

7

## జోర్డాన్‌లో మగ్గిపోతున్నాం.. స్వదేశానికి రప్పించండి

■ నిర్మల్ జిల్లా వాసుల కష్టాలు ■ అక్కడ ఉండలేక.. ఇక్కడికి రాలేక ■ సోషల్ మీడియాలో వీడియో విడుదల


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం ׀ 11 అక్టోబర్ 2025 ׀ ■ 11 పేజీలు




10

# రిజర్వేషన్ మారుతదా?!

## గ్రామాల్లో ఏ ఇద్దరు కలిసినా గిదే ముచ్చట

■ మారితే.. మార్పులు ఎలాంటి ప్రభావం చూపుతాయో? ■ ఆశావహుల్లో అనిశ్చితి ■ పల్లెల్లో గందరగోళం ■ ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టిన ఆశావహులు

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా కూడా హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోనుంది. దీంతో గ్రామాల్లో గందరగోళం నెలకొంది. నిన్నటి వరకు రాజకీయ సందడి ఉన్న పల్లెల్లో నిశ్శబ్దం అలుముకుంది. ఆశావహుల్లో అనిశ్చితి కొనసాగుతుంది. ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏ ఇద్దరు కలిసినా రిజర్వేషన్ మార్పు గురించి మాట్లాడు కుంటున్నారు.. ఇప్పుడున్న రిజర్వేషన్ ఇలానే ఉంటుందా మారుతుందా...? రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన వారిలో నిరాశ నెలకొంది. ఇప్పటికే రిజర్వేషన్ ప్రకారం తమకు అవకాశం వచ్చిందని భావించి ప్రచారానికి సిద్ధమైన అభ్యర్థులు ఇప్పుడు సందిగ్ధంలో పడ్డారు. మరికొంత మంది రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో టికెట్ లక్షలు ఖర్చు పెట్టి కంగుతిన్నారు.



10

## సారథులెవరో?

■ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గాల భర్తీకి అధిష్ఠానం కసరత్తు
■ 'సంస్థాగత' ఎన్నికలపై దృష్టి సారించిన కాంగ్రెస్
■ ఉమ్మడి జిల్లాకు ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు
■ నేటి నుంచి అధ్యక్ష పదవులకు దరఖాస్తుల స్వీకరణ
■ 11 నుంచి 18వరకు ప్రక్రియ..
■ ఆ తర్వాత సీఎం, టీపీసీసీ చీఫ్‌తోత పరిశీలకుల భేటీ
■ నవంబర్ మొదటి వారంలో డీసీసీత అధ్యక్షుల జాబితా
■ పోటీపోటీగా దరఖాస్తులతో సిద్ధమైన ఆశావహులు

అధికార కాంగ్రెస్‌లో సంస్థాగత సందడి మొదలైంది. జిల్లా కమిటీల కార్యవర్గాలను ఎంపిక చేసేందుకు టీపీసీసీ కసరత్తు చేస్తోంది. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడే వారి నుంచి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడటంతో పార్టీ సంస్థాగత ఎన్నికలను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని అధిష్ఠానం భావిస్తోంది. పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో పార్టీ పదవులపై నాయకులు ఆశతో ఉన్నారు. ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలకే డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టేందుకు పార్టీ అధిష్ఠానం సుముఖంగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి



8

### రౌడీయిజం, గుండాయిజంను

## ఉక్కుపాదంతో అణిచివేస్తాం

■ సత్ప్రవర్తన కలిగిన రౌడీలపై కేసులు ఎత్తివేయాలి ■ గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి ప్రతీ ఒక్కరు కృషి
■ విలేజ్ ఆఫీసర్ విధులు అత్యంత కీలకం ■ నేర సమీక్షలో ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..

అమాయక ప్రజలను వేధిస్తూ డబ్బులు వసూలు చేసే రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లను ఉక్కుపాదంతో అణచివేసే చర్యలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ సబ్ డివిషనల్ అధికారులతో ఏఆర్‌హెడ్ క్వార్టర్స్‌లో ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్‌లో వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మాణానికి ప్రతి ఒక్క పోలీసు కృషి చేయాలని సూచించారు.

### సంచలనం రేపిన బీజేపీ

## నాయకుని ఆత్మహత్య..!

■ నీల్వాయి అటవీ ప్రాంతంలో ఘటన
■ కారకులైన కాంగ్రెస్ నాయకులు, ఎస్సైపై చర్యలు తీసుకోవాలని బాధితులు, గ్రామస్తుల ఆందోళన



8

### కొడుకు అకాల మృతి.. తలకొరివి పెట్టిన తల్లి



వివరాలు 3లో

## బీసీ సంఘాల రాస్తారోకో

■ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు నిరసన ■ బంద్ ప్రశాంతం

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు గడిచినా బీసీలకు రావాల్సిన హక్కులు రాకపోవడం వల్ల వెనుకబడుతున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా మెజార్టీ ప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.



# తహసీల్దార్ కార్యాలయానికి మహారాష్ట్ర వాసుల తాకిడి..!



**ముథోల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయానికి మహారాష్ట్ర వాసుల తాకిడి పెరిగింది. ఇటీవలే మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి మరాఠీల కోసం రిజర్వేషన్ ప్రకటించడంతో ఒక్కసారిగా రికార్డుల కోసం తరలివస్తున్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కంటి ముందు ముథోల్ తాలూకా మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో అంతర్భాగంగా ఉండేది. తర్వాత ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుతో ముథోల్ తాలూకా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగమైంది. అయితే తాలూకా కేంద్రంగా ఉండడంతో మహారాష్ట్రలోని బిలోలి- ధర్మాబాద్- ఉమ్రి- భోకర్ హిమాయత్ నగర్- ఆర్ధాపూర్-నాయగావ్ ప్రస్తుత తాలుకాల వివరాలు 1950 కంటి ముందు ముథోల్ లోని తహసీల్దార్ కార్యాలయంలోనే అందుబాటులో ఉండేవి. భూములతో పాటు ప్రముఖ స్థలాల వివరాలు అడంగల్ పహణిలో నమోదయ్యాయి. అయితే గత 20 సంవత్సరాల నుంచి తమకు ఓబీసీల్లో చేర్చాలని అక్కడి మరాఠా సమాజం వివిధ మార్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. ఇటీవలే ముంబైలో జరాంగె ఐదు రోజుల పాటు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఓబీసీలో మరాఠాలను చేర్చడానికి మహారాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ గజెట్ ను ప్రామాణికంగా తీసుకుంది. అడంగల్ పహానిలో (కున్బి) కాపు, వ్యవసాయం చేసే వృత్తి అనే అర్థం వచ్చే వారికి ఓబీసీలో రిజర్వేషన్ సౌకర్యం కల్పించనుంది. దీంతో నాందేడ్ జిల్లా వ్యాప్తంగా వివిధ తాలూకాకు చెందిన మరాఠా సోదరులు 1950 కంటే ముందున్న రికార్డుల కోసం ముథోల్ కు వస్తున్నారు. గతంలో అత్యవసరమైతే తప్ప రికార్డుల కోసం వచ్చేవారు కాదు. ఇప్పుడు ప్రతిరోజు పదుల సంఖ్యలో పహానీ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అప్పటి వివరాలు మోడీ భాషలో ఉండడంతో తర్జుమా చేయడానికి తహసిల్ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేకంగా మోడీ భాష తెలిసిన అధికారిని రప్పించుకొని రికార్డులను పరిశీలిస్తున్నారు. అనంతరమే మరాఠీలకు పహణి నకలు అందిస్తున్నారు. రిజర్వేషన్ పొందాలంటే కచ్చితంగా రికార్డుల్లో కున్బీ ఉండాలని అక్కడి ప్రభుత్వం తెలిపింది. ఏది ఏమైనా ముథోల్ తాలూకా పురాతనమైనది కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు పాత రికార్డులు కోసం కార్యాలయానికి ప్రత్యేకంగా వస్తున్నారు. దీంతో తహసిల్ కార్యాలయం కిటకిటలాడుతుంది.



## బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్ కల్పించాలి

**ముథోల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
విద్య, ఉద్యోగం, రాజకీయలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉండాలని బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజ్మీర సాంకేత్ కుమార్‌కి బీసీ ఐక్య సంఘల నాయకులు వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన తర్వాత పలువురు నాయకులు మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ సభలో తెలిపినటువంటి బీసీలకు 42శాతం రిజర్వేషన్ పక్కా అమలు పరచాలన్నారు. బీసీలకు 42 శాతం అమలు పరిచిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు పూనుకోవాలన్నారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో లక్ష్మీనారాయణ, పోశెట్టి, మల్లేష్, దత్తాత్రి, సాయినాథ్ ఉన్నారు.

## సోమవారం నుంచి
# యథావిధిగా ప్రజావాణి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**



ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం, వచ్చే సోమవారం తేదీ 13-10-2025 జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యథావిధిగా ప్రజావాణి నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇదివరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణిని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రజల వినతులను స్వీకరించేందుకు ప్రజావాణిని మళ్లీ యథావిధిగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు.

# పశువులకు వ్యాపిస్తున్న లంపిస్కిన్ వ్యాధి



**కుభీర్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఆయా గ్రామాల్లో పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకుతున్నాదని రైతులు వాపోతున్నారు. ప్రధానంగా చిన్న వయసున్న పశువుల్లో మాత్రం త్వరగా సోకుతున్నదని రైతులు అంటున్నారు. వైద్యం కోసం వెళ్తే ప్రైవేట్ మందులు రాసిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మేత తినక పోవడం, నీరసంగా ఉండడంవంటి లక్షణాలు ఉండడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. సెలైన్లకు యాంటీ బయోటిక్ మందులకు ఖర్చులు తడిసి మొపెడు అవుతున్నాయని వాపోతున్నారు. ప్రభుత్వం వ్యాధికి సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పశువుల వైద్యాధికారి ప్రకాష్ వివరణ కోరగా వ్యాధికి సంబంధించిన కొన్ని మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతులు సరైన జాగ్రత్తలు తీసుకుంటే మిగతా పశువులకు సోకదు. పశువుల కొట్టాలను శుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు.

# స.హ.చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలి



**ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం అదనపు కలెక్టర్ కార్యాలయం, పెన్ గంగ భవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి మాట్లాడుతూ ఈ చట్టంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆర్‌టీఐ చట్టంను సమర్థవంతంగా నిర్వహించాలాన్నారు. సమాచార హక్కు చట్టం, 2005, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టంగా ఉందని ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు సహచట్టం వారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌరసమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఉంటారన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు స్థాయి సిబ్బందికి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నెమలిని హతమార్చిన
# కేసులో ముగ్గురి అరెస్ట్

**బోథ్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
జాతీయ పక్షి నెమలిని చంపిన ముగ్గురు హంతకులను అరెస్టు చేసినట్లు బోథ్ ఎఫ్ఆర్ఓ ప్రణయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని ఖాండు రాంపూర్ గ్రామానికి చెందిన బద్వాల్ గంగా సింగ్ బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామంలో పాలేరుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే గురువారం పొలం గట్టుపైన గడ్డి కోస్తుండగా నాలుగు నెమలి గుడ్లను గమనించాడు. నెమలి గుడ్ల వద్దకు వస్తుందని గ్రహించి నెమలిని చంపాలన్న పథకం పన్ని అదే గ్రామంలో గల వలస కూలీలు అయిన గాదిగూడా మండలంలోని లోకారి గ్రామానికి చెందిన పిప్రే దత్తు, ఇంద్రవెల్లి మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన టార్పే బాలాజీ లు ముగ్గురు కలిసి పథకం ప్రకారం గురువారం రాత్రి గుడ్లపై పొదిగి ఉన్న నెమలిని హతమార్చారు. గుడ్లను, చనిపోయిన నెమలిని ద్విచక్ర వాహనంపై తీసుకువెళుతుండగా పెట్రోలింగ్ చేస్తున్న అటవీ శాఖ అధికారులకు అనుమానం వచ్చి వారిని తనిఖీ చేయగా చనిపోయిన నెమలి, గుడ్లు కనబడడంతో వాటిని స్వాధీనం చేసుకొని నిందితులపై వన్య ప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎఫ్ఆర్ఓ తెలిపారు.

## జన సురక్ష సాచురేషన్
# కార్యక్రమంపై అవగాహన

**నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
శుక్రవారం దస్తురాబాద్ మండలంలోని అకొండపేట గ్రామంలో, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జన సురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు అధికారులు, మహిళా స్వయం సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అడవులు, వన్య ప్రాణుల సంరక్షణ అందరిది
### జన్నారం డివిజన్ వైల్డ్ లైఫ్ పీసీసీఎఫ్ పర్యటన

**జన్నారం, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**
జన్నారం అటవీ డివిజన్‌లో వైల్డ్ లైఫ్ పీసీసీఎఫ్ ఏలుసింగ్ మేరు పర్యటించారు. జన్నారం వచ్చిన ఆయనకు ఎఫ్ పీటీ శాంతరాం, డీఎఫ్ వో శివ్ ఆశిష్ సింగ్, ఎఫ్డీవో రామ్మోహన్ మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇందన్పల్లి రేంజ్లోని కావ్వాల్ సెక్షన్ పాలఘోరి ప్రాంతంలో పర్యటించారు. ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఆదివాసీ గిరిజనులు గుడిసెలు వేసిన ప్రాంతంలో పర్యటించి వివరాలు తెలుసుకున్నారు. అక్కడ అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం జన్నారంలో గేట్ నంబర్ 1 నుంచి సఫారి ద్వారా బైసన్ కుంట, గొండు గూడ బేస్ క్యాంపులో పర్యాటకులు వెళ్లే ప్రాంతాన్ని పరిశీలించారు. అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, చేపట్టిన అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. రేంజ్ అధికారులు సుష్మారావు, శ్రీధరచారి, మమత, సిబ్బంది పాల్గొన్నారు.






### రాజకీయాల కోసం..

## భైంసా పేరు వాడొద్దు

### ఎంపీకి బీఆర్ఎస్ నేత వార్నింగ్

**ముథోల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

భైంసా బాగుందని.. రాజకీయాల లబ్ధి కోసమే నాయకులు భైంసా పేరు వాడడం జరుగుతుందని బీఆర్ఎస్ ముథోల్ తాలూకా సమన్వయ నాయకులు విలాస్ గాదే వార్ సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో పోస్టును రిలీజ్ చేశారు. ఇటీవల మెదక్ ఎం.పీ రఘునందన్ రావు ఓ సందర్భంలో కాంగ్రెస్, ఎం.ఐ.ఎం ఒకటేనని జూబ్లీహిల్స్ బైపోల్‌లో బీజేపీ ఓటు వేయకపోతే మరో భైంసాలా తయారవుతుందన్న వ్యాఖ్యలపై ఆయన సోషల్ మీడియా వేదికగా ఖండించారు. బండి సంజయ్, రఘునందన్ రావు ఇలా ప్రతి ఒక్కరూ భైంసా పేరు చెప్పుకుంటూ రాజకీయం చేస్తున్నారని.. 12ఏళ్లుగా అధికారంలో ఉన్న మీరు ఇలాంటివి కాకుండా తాలూకాలో ఉన్నటువంటి బాసర అమ్మవారికి నిధులు తెప్పించి, ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని హితవు పలికాడు. ఇక్కడి ప్రజలు సుఖంగా, శాంతియుతంగా ఉన్నారని, ఎక్కడో ఉన్న మీరుమీ పబ్బం గడుపుకోవడానికి భైంసా పేరు వాడొద్దని సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



**బెజ్జూర్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని కృష్ణ పల్లి, గబ్బాయి, నాగుల్వాయి, ఏటిగూడ తదితర గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమావ్యక్తం చేశారు. ప్రజలందరూ కేసీఆర్ పాలనని కోరుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు స్వాధీనం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

గంజాయి మొక్కలను సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన తిర్యాణి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరా ప్రకారం.. తిర్యాణీ మండలంలోని కొద్దుగూడ గ్రామానికి చెందిన ఆత్రం పాపారావు కందిపంటలో గంజాయి సాగు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం సోదాలు నిర్వహించగా పొలంలో 10 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.



# పత్తి పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**




పత్తి పంట కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి పంట కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి పంట కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం కపాస్ కిసాన్ యాప్‌ను వినియోగించాలని తెలిపారు. ఈ యాప్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. రైతులకు కపాస్ కిసాన్ అప్లికేషన్ వినియోగం గురించి విస్తృత అవగాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు 1800 599 5779 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. 8897281111 వాట్సప్ నెంబర్‌ను సంప్రదించడం ద్వారా రైతులు పత్తి అమ్మకాలపై వివరాలను తెలుసుకోవచ్చని వివరించారు. రైతులకు వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందించాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి అన్ని విషయాలు తెలపాలని పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అన్ని వసతులు ఉండాలని వివరించారు. అగ్నిమాపక పరికరాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. వే బ్రిడ్జిలకు నిర్ణీత గడువులలో స్టాంపింగ్ వేయించుకోవాలని చెప్పారు. పంటలు అమ్మగానే రైతులకు నిర్ణీత గడువు లోపల డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొడుకు అకాల మృతి.. తలకొరివి పెట్టిన తల్లి



**తాండూర్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

కొడుకే జీవితంగా బతికిన తల్లి చివరకు ఆ కొడుక్కి తలకొరివి పెట్టాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఎవరూ ఊహించలేరు. ఆ తల్లి కడుపుకోత ఎవరూ తీర్చలేరు. అప్పటికే భర్తను కోల్పోయిన ఆమె కొడుకులు ఉన్నారన్న ఆశతో బతికింది. ఆమె ఆశలన్నీ ఆ బిడ్డలపైనే పెట్టుకుంది. చేతికందే వయస్సులో పెద్ద కొడుకు ఏడాది క్రితం చనిపోగా గురువారం చిన్న కొడుకు చనిపోయాడు. ఏకాకైనా ఆమె చివరికి కన్న కొడుకు చితికి తలకొరివి పెట్టాల్సిన గతి పట్టింది. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం గ్రామానికి చెందిన ఓ తల్లి గుండె కోత. ఆమె అనుభవించిన ఆత్మక్షోభ మాటల్లో వర్ణించలేనిది. మాదారం టౌన్ షిప్‌నకు చెందిన సలాకుల రాజమ్మ చిన్న కుమారుడు సలాకుల నరేష్ గురువారం సాయంత్రం మృతిచెందాడు. శుక్రవారం దహన సంస్కారాలు నిర్వహించగా నరేష్ చితికి ఆమె నిప్పు పెట్టింది. రాజమ్మ సింగరేణిలో పనిచేస్తూ ఇద్దరు కుమారులను పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేసింది. ఈ క్రమంలో రాజమ్మ రిటైర్మెంట్ చేసింది. ఏడాది క్రితం పెద్ద కుమారుడు రమేష్ మరణాన్ని మరచిపోక ముందే చిన్న కుమారుడు నరేష్ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాదం అలుముకుంది. చిన్న కుమారుడు నరేష్‌కు కూతురు ఉంది.

## సింగరేణి భూమి కబ్జా కాకుండా చూడాలని వినతి

**బెల్లంపల్లి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి పట్టణంలోని సౌత్ కాస్కట్ గని కి సంబంధించిన సింగరేణి భూమి కబ్జా కాకుండా చూడాలని కోరుతూ మందమర్రి ఏరియా జీఎంకు సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు శుక్రవారం మెమోరాండం అందజేశారు. వారు మాట్లాడుతూ.. సింగరేణి స్థలంలో దేవుని విగ్రహాల పేరిట పూజలు చేసి కబ్జా చేయాలని చూస్తున్నారన్నారు. సింగరేణి భూములు అమ్ముకొని కోట్లు గడిస్తున్న నాయకులపై చర్యలపై తీసుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నీరటి రాజన్న, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ సమ్ము రాజయ్య, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జైపాల్ సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం సౌత్ క్రాస్ కట్ గని కబ్జా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కబ్జాలను సింగరేణి అధికారులు. సింగరేణి సెక్యూరిటీ విభాగం సిబ్బంది, పట్టించుకోకపోవడం వల్లనే స్థలంను ఆక్రమించేస్తున్నారని పేర్కొన్నారు. రాత్రికి రాత్రే దేవుళ్ళ పేరిట గద్దెలు నిర్మించి భూములను ఆక్రమిస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులను కాపాడల్సిన ఎమ్మెల్యే వారికి అండగా నిలువడం సరియైనది కాదాని, సింగరేణి స్థలాలను ఆక్రమించాక ముందే ఇండ్లు లేని పేద ప్రజలకు, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులకు, కాంట్రాక్ట్ కారర్మికులకు, కార్మిక సంఘాల ఆఫీస్ నిర్వహణకు కేటాయించాలని కోరారు. విచారణ జరిపి స్థలాన్ని సింగరేణి స్వాధీనంలోకి తీసుకోవాలని కోరారు.



### బాణాసంచా దుకాణాలకు

## అనుమతి తప్పనిసరి

### ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

దీపావళి పండుగను పురస్కరించుకొని సరైన అనుమతులు పొంది తాత్కాలిక బాణాసంచా విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండలాలు, గ్రామాలలో సంబంధిత శాఖల అనుమతి లేకుండా ఎవరు బాణసంచాను విక్రయించకూడదని, బాణసంచా అమ్మకాల కోసం తాత్కాలిక దుకాణాలను ఏర్పాటు చేయడానికి అనుమతి కోసం సంబంధిత ప్రతిపాదనలను సబ్-కలెక్టర్- కాగజ్‌నగర్, సంబంధిత రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్-ఆసిఫాబాద్ ద్వారా ఈ కార్యాలయానికి దీపావళి పండుగకు కనీసం ఒక వారం ముందుగా పంపించాలని తెలిపారు. సరైన అనుమతి లేకుండా బాణసంచాను విక్రయించినట్లయితే తీవ్రంగా పరిగణిస్తామని తెలిపారు. ఈ విషయంలో ఆయా మండలాల తహసీల్దారులు బాధ్యత వహించాలని తెలిపారు.

## విద్యుత్ అధికారుల దౌర్జన్యం

**జన్నారం, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో విద్యుత్ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారని కిష్టాపూర్?కు చెందిన దుర్గం బుచ్చమ్మ వాపోయింది. తన పేరు మీద లేని విద్యుత్ మీటర్‌కు రూ.9000 బిల్లు రావడంతో ఆమె విద్యుత్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. మీటర్ తనది కాదని, బిల్లు ఎలా కట్టాలని ప్రశ్నించినందుకు అధికారులు ఇంట్లోంచి గెంటేస్తామని బెదిరించి, రూ.5000 వసూలు చేశారని బాధితురాలు ఆరోపించింది.

## విదేశీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తుల స్వీకరణ

### మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ

**మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, రాష్ట్రానికి చెందిన అర్హత, నైపుణ్యం/అర్ధ నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో వివిధ పాత్రలలో 1 వేయి విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందిందని, హెూటల్ మేనేజ్మెంట్ లో డిప్లమా/డిగ్రీ అర్హత కలిగిన వారు, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఉచిత వసతి, భోజనం, బీమా అందించడం జరుగుతుందని, చివరి నెల జీతంతో విమానం టికెట్ ఖర్చులు తిరిగి చెల్లించబడతాయని, 8 గంటల పని 45 నిమిషాల విరామం, అదనపు పని గంటలకు అదనపు వేతనం ఉంటాయని, ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగి ఉండాలని, వీసా, ఖర్చులు అభ్యర్థి వహించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెజ్యూమ్‌ను tomcom.resume@gmail.comకు ఈ-మెయిల్ చేయాలని, ఇతర వివరాలకు 9440052081, 9440051452 నంబర్లు, వెబ్ సైట్ www.tomcom.telangana.gov.inలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పెండింగ్ ఫీజులు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలి



నార్నూర్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
బెస్ట్ అవైలబుల్ పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థుల పెండింగ్ ఫీజులు చెల్లించి ఆదుకోవాలని జై భారత్ జిల్లా కో ఆర్డినేటర్ పేందోర్ దీపక్, రాజ్ గోండు సేవా సమితి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్ర చతుర్వాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తా వద్ద వారు మాట్లాడారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో చదివే విద్యార్థుల పెండింగ్ ఫీజులు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులను పాఠశాలకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబంలో ఫీజులు కట్టలేక బడికి పంపించలేక ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐటీడీఏ పీవో స్పందించి విద్యార్థుల ఫీజులు చెల్లించేలా కృషిచేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పరిషత్ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు ఆత్రం జాలీం షావ్, ప్రధాన కార్యదర్శి అర్కా గోవింద్, రిషి కుమార్ ఉన్నారు.



## బీజేపీ, కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు

ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
బీజేపీ, కాంగ్రెస్‌తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శుక్రవారం మావల మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ మంత్రి జోగు రామన్న కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు.

## మంచిర్యాలలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభం



మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, 17 బాల, బాలిక జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 600 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేయనున్నట్లు ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండీ యాకుబ్ తెలిపారు.


## గుంతల మయంగా మారినలో లెవెల్ వంతెన



ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
బోరజ్ మండలంలోని తర్నం గ్రామంలో లో-లెవెల్ వంతెన వద్ద ఇటీవల వేసిన రోడ్డు చెడిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరగడంతో పాటు, వాహనాలు చెడిపోతున్నాయని వాహనదారులు తెలిపారు. జాతీయ రహదారైన 353బి ప్రతిరోజు వాహనాలు బ్రేక్ డౌన్ అవ్వడంతో పాటు, ట్రాఫిక్ జామ్ అవుతుందని తెలిపారు. రహదారి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

## ఎస్సారెస్పీకి కొనసాగుతున్న వరద

నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ఉధృతి కొనసాగుతోంది. దీంతో శుక్రవారం సాయంత్రం 21 గేట్లు తెరిచి గోదావరిలోకి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టులోకి 75,394 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా 75,394 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1090.90 అడుగులకు చేరింది.



## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
విద్యార్థులు చట్టాపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. జిల్లా కేంద్రంలోని చైతన్య డిగ్రీ కళాశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మాటాడారు. బాలాల సంరక్షణ చట్టాలు ఉన్నాయని వాటిపై విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు తమకు ఏమైనా ఇబ్బందులు కలిగినట్లయితే 15100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ఎటువంటి న్యాయపరమైన సలహా అవసరమైనా తమను సంప్రదించ వచ్చని సూచించారు. విద్యార్థి దశలో చెడును స్వీకరించకూడదని, ఎక్కడ నైనా మంచి ఉంటే దానిని అనుసరించాలన్నారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శారద, జెండర్ స్పెషలిస్ట్ రాణి పాల్గొన్నారు.



## ఆరోగ్యం పట్ల అవగాహన తప్పనిసరి

### మంచిర్యాల జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ అనిత



మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
ఆరోగ్యమే మహాభాగ్యం అని అవగాహనతోనే మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్.అనిత అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్, కేజీబీవీ విద్యాలయంలో అవగాహన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యశాఖ అధికారిని హాజరై మాట్లాడారు. అవగాహనతోనే సంపూర్ణ ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. జిల్లాలో నెల రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, ఐటిఐలు, ట్రైనింగ్ సెంటర్లు, యువత, విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాన్ని చేజేతులా నాశనం చేసు కుంటున్నారన్నారు. యువత రకరకాల మానసిక ఇబ్బందులతో ఒంటరితనంతో సతమతం అవుతున్నారని వీరిలో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందించేందుకు అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. మానసిక ఆరోగ్యం కూడా మానవ వికాసానికి మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో టొబాకో పొగాకు ఉత్పత్తులు వాటి ద్వారా వచ్చే అనర్థాలపైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసాద్, వైద్యులు నజియా, లింగారెడ్డి, లక్ష్మణస్వామి, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్, కేజీబీవీ ప్రిన్సిపల్ స్వప్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీలతో బీసీలకు అన్యాయం

నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయ నాటకాలతో.. బీసీల రిజర్వేషన్లకు అన్యాయం చేస్తున్నాయని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో చట్టాన్ని ఆమోదించకుండా, కేవలం జీవో-9 ద్వారా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నం చేయడం బీసీ వర్గాలను మోసం చేయడమే అని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని బీజేపీ పార్టీ ఇద్దరు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన నాటకాల పరిమళమే నేడు బీసీలకు జరిగిన అన్యాయమని ధ్వజమెత్తారు. ఈ అప్రజాస్వామిక చట్ట విరుద్ధమైన చర్యలపై హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై పూర్తి చట్టబద్ధత కల్పించి పారదర్శక ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో నాయకులు శ్రీనివాస్, వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్, తదితరులు ఉన్నారు.






## అనంతపేట్ కేజీబీవీలో 'పోలీస్ అక్క' కార్యక్రమం

నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మహిళా పోలీసులు విద్యార్థినుల యోగా క్షేమాలు తెలుసుకొని వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, సైబర్ క్రైమ్, పాఠశాల సమస్యలు, విద్యార్థినులపై వేధింపుల నివారణపై అవగాహన కల్పించారు. కేజీబీవీ పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతను లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి




జన్నారం, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
బ్యాంకు సేవలను ప్రజల వినియోగించుకోవాలని దండేపల్లి సీఎఫ్ఎల్ కౌన్సిలర్ వేల్పుల రవీందర్ కోరారు. శుక్రవారం జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో బ్యాంకు ఖాతాదారులకు, మహిళలకు బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల ద్వారా సేవింగ్స్, ఇన్సూరెన్స్ సేవలు, వ్యవసాయ, వాహన, ఇళ్ల రుణాలను అందజేస్తున్నారని తెలిపారు. ప్రజల మేలుకోసమే బ్యాంకులు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు.

## మంచిర్యాల ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మదన్న

మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
శుక్రవారం మంచిర్యాల జిల్లాలో జరిగిన ఎన్నికల్లో పాటు మదన్న జిల్లా ఆటో యూనియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆటో జేఏసీ ప్రణాళిక చైర్మన్ ముఖేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో వివిధ మండలాల ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఆటో కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని మదన్న హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మురళి, నరేందర్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలి



ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలని జిల్లా సైన్స్ అధికారి మధుకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా సైన్స్ డ్రామా పోటీలు అలంరించాయి. మానవ జాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతిక అనే అంశంపై వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో న్యాయనిర్ణేతలను మెప్పించారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఆసిఫాబాద్ తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం నిలిచారు. వీరికి ప్రశంసా పత్రాలను అందజేసిన జిల్లా సైన్స్ అధికారి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ నటనా కౌశలంతో శాస్త్రీయ అంశాలు, సామాజిక స్పృహ కలిగి నాటక ప్రదర్శనలు చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు ఈ దశలో విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. విజేతలుగా నిలిచిన జన్కాపూర్ పాఠశాల విద్యార్థులను వారి గైడ్ టీచర్ రాజేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్, వెంకటేశ్వర్లు, న్యాయనిర్ణేతలు రమేష్, శ్రీలక్ష్మి, గైడ్ టీచర్ రాజేష్ పాల్గొన్నారు.



## ముధోల్‌లో చిరుత కలకలం

ముథోల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
ముథోల్ శివారులో జలశంకర్ ఆలయం వెనుకాల జలాల్ సాబ్ చెరువు సమీపంలోని వ్యవసాయ పొలాల్లో గురువారం మధ్యాహ్నం చిరుత కలకలం రేపింది. సోయా పంట చేతికి రావడంతో వ్యవసాయ పొలానికి వెళ్లిన రైతులకు చిరుత కనిపించడంతో భయంతో పరుగులు తీశారు. అనంతరం ముథోల్ చేరుకొని వ్యవసాయాధికారులకు తెలియజేశారు. వారు అటవీ సెక్షన్ అధికారి లక్ష్మణ్‌కు సమాచారం ఇవ్వగా.. ఆయన కుభీరు మండలంలోని దోడర, కుభీరు బీట్ అధికారులు లెనిన్, రాజేష్‌తో కలిసి ముథోల్‌కు చేరుకున్నారు. పాదముద్రలను పరిశీలించి అవి చిరుతవేనని గుర్తించారు. రైతులు ఒంటరిగా వెళ్లొద్దని సూచించారు. ఎవరూ కూడా విద్యుత్తు కంచెలను ఏర్పాటు చేయవద్దని హెచ్చరించారు.

## జన సురక్ష సాచురేషన్ అవగాహన



దస్తురాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
దస్తురాబాద్ మండలంలోని అకొండపేట గ్రామంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో జన సురక్ష సాచురేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు, మహిళా స్వయం సంఘాలకు ఆర్థిక భాగస్వామ్యం, జన్ ధన్ ఖాతాలు, కేవైసీ ప్రాముఖ్యత, రుణాలు, సైబర్ నేరాలు, అప్రమత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

## ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం

### సీనియర్ సివిల్ జడ్జి యువరాజ

ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి యువరాజ పాల్గొని మాట్లాడారు. వేగవంతమైన జీవితంలో మానసిక ప్రశాంతత ఎంతో అవసరం అన్నారు. మానసికంగా ప్రశాంతంగా ఉంటే ఒత్తిడి అధిగమించే అవకాశం ఉంటుందని చెప్పారు. దీని వల్ల అనుకున్న లక్ష్యాలను సాధించే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాయిలక్ష్మి, రవీందర్, అనూష, ప్రొఫెసర్ కిరణ్, లీగల్ హెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బీసీ సంఘాల రాస్తారోకో



మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబీ చౌ రస్తా వద్ద బీసీ సమాజ్, బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్, జేఏసీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు గడిచినా బీసీలకు రావాల్సిన హక్కులు రాకపోవడం వల్ల వెనుకబ డుతున్నా రన్నారు. బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ గత ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో తీసుకువచ్చారని, ఆ మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలైన రెడ్డిలు బీసీ లకు కల్పించిన జీవోకు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లారని, కోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఆపారన్నారు. ఈ తీర్పు బీసీ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా మెజారిటీ ప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు హై కోర్టుకు బీసీ రిజర్వేషన్లపై అభిప్రాయం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి లక్ష్మణ్, కర్నె శ్రీధర్, రమేష్, కిరణ్ కుమార్, శివ, వినష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని మృత దేహం లభ్యం

ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
గుర్తు తెలియని మృత దేహం లభ్యమైన సంఘటన రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై వెంకట కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన ప్రభుత్వ కాలేజీ సమీపంలో 55 వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. శరీరం పై నీలి రంగు టీ షర్ట్ ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 8712670532కి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## 13 నుండి ప్రజావాణి కొనసాగింపు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యథావిధిగా కొనసాగించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## హత్య కేసులో అన్నదమ్ములకు జీవిత ఖైదు

దండేపల్లి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
హత్య కేసులో అన్నదమ్ములకు జీవిత ఖైదు విధిస్తూ జగిత్యాల న్యాయస్థానం గురువారం తీర్పు వెలువరించింది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన సూర దుర్గయ్య బండలు కొట్టే వృత్తితో కుటుంబాన్ని పోషించేవాడు. అదే గ్రామానికి చెందిన అన్నదమ్ములు దారంగుల రాజేశం, దారంగుల రాజులతో అతడికి పాత గొడవలుండేవి. 2021 ఫిబ్రవరి 19న మద్యం తాగి వస్తానని ఇంటి నుంచి బయటకు వెళ్లిన దుర్గయ్య తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదు. మరుసటి రోజు జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గుట్టల్లో దుర్గయ్య మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి కుమారుడు శేఖర్ ఫిర్యాదు మేరకు బుగ్గారం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరిపారు. పాత గొడవలను మనసులో పెట్టుకొని రాజేశం, రాజులు దుర్గయ్యను గూడెం నుంచి మద్దునూరు గుట్టల్లోకి తీసుకెళ్లి, గాజు సీసాలతో పొడిచి ముఖంపై బండరాయితో మోది హతమార్చినట్లు తేలింది. కేసు దర్యాప్తు జరిపిన అప్పటి సీఐలు రాంచందర్రావు, కోటేశ్వర్ వారిద్దరినీ అరెస్టు చేసి రిమాండుకు పంపించగా కోర్టు విధుల ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుళ్లు శ్రీధర్, రాజానాయక్, కిరణ్కుమార్లు సాక్ష్యాధారాలు సమర్పించారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీ మల్లేశం వాదనలు వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితులిద్దరికీ జీవిత ఖైదు, రూ.15 వేల చొప్పున జరిమానా విధిస్తూ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్. నారాయణ తీర్పు చెప్పారు. నిందితులకు శిక్ష పడేందుకు చొరవ చూపిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



చెన్నూర్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే అటు ప్రజల నుంచి ఇటు పార్టీకి చెందిన సొంత నాయకుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. చెన్నూర్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముత్యాల రవికుమార్ గౌడ్ జిల్లాకు చెందిన మంత్రి వివేక్, పార్లమెంట్ సభ్యుడు వంశీకృష్ణపై విరుచుకుపడ్డ వీడియో సంచలనం రేపుతుంది. శుక్రవారం ఆయన చెన్నూర్ పట్టణంలో కాంగ్రెస్‌పై పలు ఆరోపణలు చేశారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి వివేక్ వెంకటస్వామిని, పార్లమెంటు ఎన్నికల్లో అతని కుమారుడు వంశీకృష్ణను ఓడించి బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను గెలిపించుకుంటామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గత పది సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తు, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో తండ్రి, కొడుకులు వివేక్ వెంకటస్వామి, వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు మన శాంతిగా లేరన్నారు. లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పోలీసు స్టేషన్‌లో సిబ్బంది బహిరంగంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల భూములకు, ప్రభుత్వ భూములకు రక్షణ లేదని ఆరోపించారు. బాల్క సుమన్ ఇసుక మాఫియా చేస్తున్నారని ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలందరినీ మోసం చేసిన చరిత్ర వివేక్‌కు దక్కుతుందన్నారు. చెన్నూర్ నియోజకవర్గాన్ని 25 సంవత్సరాలు వెనుకకు నెట్టేశారని దుయ్యబట్టారు. రాబోయే ఎన్నికల్లో తాను కాంగ్రెస్ కండువా వేసుకునే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.

# సమాచార హక్కు చట్టాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించాలి





**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య**

**మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

సమాచార హక్కు చట్టంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన సమాచారాన్ని నిబంధనల ప్రకారం అర్జీదారులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అందించాలని, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. అధికారులు సమాచార చట్టాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ప్రజా సంఘాల సభ్యులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అర్జీదారులు కోరిన సమాచారాన్ని అందించడం ద్వారా ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగిన పౌరులు సమాజాభివృద్ధికి పునాది లాంటి వారని తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రతి భారత పౌరులకు వర్తిస్తుందని, ఈ చట్టాన్ని వినియోగించుకుని సమాచారం తెలుసుకోవడం ద్వారా మాట్లాడడం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందడం జరుగుతుందని తెలిపారు. సమాజంలో జరిగే ప్రతి విషయంపై అవగాహన కల్పించి పూర్తి సమాచారం తెలియజేయడం ద్వారా పారదర్శకమైన ప్రభుత్వ పాలన ప్రజలకు అందుతుందని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన ఉండాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు, యువతులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి యువరాజ అన్నారు. ఈ నెల 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ , డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న మోసాలు, దౌర్జన్యాలపై రాజ్యాంగం, కోర్టులు చట్టాలు చేశాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సాయిని రాజశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్, సివిల్ కోర్టు సూపరింటెండెంట్ సుభాష్, రాణి తదితరులు ఉన్నారు.

### ఈనెల 13న ఉచిత

## హోమియోపతి వైద్య శిబిరం

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హెూమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### ప్రధాన రహదారులను

## అభివృద్ధి చేయాలి


**బెల్లంపల్లి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలోని ప్రధాన రహదారులతో పాటు ఇతర రోడ్లను కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశించారు. శుక్రవారం మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ నివాసంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పట్టణంలో అమలు చేస్తున్న అభివృద్ధి పనుల గురించి మున్సిపల్ కమిషనర్ రమేష్, ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు.



# మంచిర్యాల జిల్లాలో చిరుత సంచారం

**ఆందోళనలో తలమల గ్రామస్తులు**



**లక్షెట్టిపేట, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల పరిధిలోని తలమల గ్రామ పరిసరాల్లో గత కొద్ది రోజుల నుంచి ఓ చిరుత పులి సంచరిస్తుంది. దీంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చిరుత సంచారంపై అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించారు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గురువారం రాత్రి గ్రామ శివార్లలో చిరుత పులి సంచరించిందని పేర్కొన్నారు. దీంతో రైతులు వ్యవసాయ పొలాల నుంచి ఇంటికి రావడం, ఇంటి నుంచి పొలాలకు వెళ్లడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల కాపరులు భయపడుతున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించి పులిని బంధించాలని, గ్రామస్తులకు నష్టం జరగకుండా చూడాలని కోరారు. అటవీశాఖ అధికారులు తలమల గ్రామ శివార్లకు చేరుకుని పులి పాదముద్రలను గుర్తించారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తలమల, పెద్దంపేట అడవుల మధ్య చిరుత సంచరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మహారాష్ట్రలోని అడవుల నుంచి జిల్లాలోని అడవుల్లోకి చిరుత ప్రవేశించినట్లు భావిస్తున్నారు.

# అధికార పార్టీ అండదండలతో కబ్జాలు

**మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**



**మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

నస్పూర్‌లో గతంలో వివిధ ప్ర భుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములను అధికార పార్టీకి చెం దిన నేత అండదండలతో కబ్జాల దందా కొనసాగుతుందని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అరోపించారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. న స్పూర్ శివారులోని సర్వే నంబరు 42లో గతంలో తహసీల్దార్, ఆదాయ పన్ను శాఖల కార్యాలయాలకు భూమి కేటాయించామన్నారు. కానీ అధికార పార్టీకి చెందిన నేత అండదండలతో కోట్ల విలువైనా భూములను కా జేయాలని కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. సబ్ స్టేషన్ అనుకుని టీఎన్‌జీవోఎస్‌కు కేటాయించిన దాదాపు 30 గుంటల భూమిని చదును చేసి మట్టిపోసి విక్రయించే ప్రయత్నాలు సాగుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన భూములను కబ్జాదారులు కొల్లగొట్టేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తోందన్నారు. కబ్జాదారులను గుర్తించకుండా రెవెన్యూ, పోలీసులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని దివాకర్‌రావు ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు కొందరు భయభ్రాంతులకు గురి చేసే విధంగా కూల్చి వేతలు చేసి ప్రజలను భయం గుప్పిట్లోకి నెట్టి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అనేక అభివృద్ధి పనుల చేపట్టి ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు కేటాయించిందన్నారు. కానీ ఇక్కడ ఎమ్మెల్యే ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి కబ్జాలను ప్రోత్సహిస్తున్నా రని ఆరోపించారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలోనే భూ దందా సాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతరం నస్పూర్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములను కాపాడాలని కోరు తూ కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజేశ్వర్‌కు నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మెరుగు పవన్ కుమార్, నాయకులు బండి రమేష్, వంగ తిరుపతి, రాజేంద్ర పాణి, సురేందర్‌రెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, జనార్థన్, కుమార్, తిరమల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## పొగాకు ఆరోగ్యానికి ప్రమాదకరం

**ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

పొగాకు వాడకం ప్రమాదకరం అని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు పొగాకు రహిత విద్యా సంస్థల ఏర్పాటు, పొగాకు రహిత యువత కోసమే ప్రచారంలో భాగంగా స్థానిక బాలక్ మందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబర్ 2 లో విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ధూమపానం, పొగాకు ఉత్పత్తులు వాడకం మూలంగా కేన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నేరమని సూచించారు. కోట్పా చట్టం ప్రకారం మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం, కొనిపించడం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సోషల్ వర్కర్ చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పిండప్రదానానికి వెళ్లి

## వాగులో వ్యక్తి గల్లంతు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలంలో ఓ వ్యక్తి పిండ ప్రదానానికి వెళ్లి వాగులో గల్లంతయ్యాడు. దహేగాం మండలంలోని బోర్లకుంటకు చెందిన జాడి కొండుభాయ్ (75) వృద్ధుడు గురువారం మృతి చెందగా శుక్రవారం అతనికి పిండ ప్రదానం చేసేందుకు మధుకర్ 45. సమీపంలోని పెద్దవాగు కు వెళ్లాడు. ఇదే క్రమంలో వాగులో దిగి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు వాగులో గల్లంతయ్యాడు. స్థానిక కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటనస్థలానికి చేరుకుని మధుకర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

**ఉట్నూర్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి డా. నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్‌లోని అదనపు జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జిల్లా అదనపు వైద్యాధికారి డా. మనోహర్, డా. సాధన లతో కలిసి వైద్యాధికారులు, సూపర్ వైజర్ లతో సమీక్ష నిర్వహించారు. మాతా శిశు సంరక్షణ, గర్భవతుల నమోదు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భవతులను గుర్తించి సరైన వైద్యం అందించడం, హిమోగ్లోబిన్ శాతాన్ని పెంపొందించడం అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. మాతా శిశు సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణుల వివరాలను నమోదు చేసి సమయానుసారంగా వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి, మందులు అందించాలన్నారు. రక్తహీనతతో బాధపడు తున్న గర్భిణులను గుర్తించి వైద్య సేవలు అందించడం, తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలని, ఐరన్, ఇంజక్షన్లు అందించడంతో పాటు హైరిస్క్ గర్భవతులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాల న్నారు. ఎన్సిడి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజు ఎన్సిడి కార్యక్రమంలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులు ఉన్నవారిని గుర్తించి పోర్టల్ లో నమోదు చేయాలని, క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష శాతం పెంచాలని, అనుమానితులకు ఎక్స్‌రే చేయించాలని సూచించారు. క్షేత్రస్థాయి మారుమూల గ్రామాల్లో పర్యటనలో ప్రజలకు వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పని చేయాలన్నారు. విధుల్లో సమయ పాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ నివారణ ప్రోగ్రాం అధికారి డా.సుమలత, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా. శ్రీధర్, వైద్య అధికారులు పాల్గొన్నారు.





## బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆస్కీ బృందం

**బెల్లంపల్లి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం ఆస్కీ బృందం ఆకస్మిక తనిఖీ చేసింది. బెల్లంపల్లికి మధ్యాహ్నం చేరుకున్న డాక్టర్ దినేష్ బృందం బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అస్కీ టీం ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్ ప్రకారం అన్ని విభాగాలను సందర్శించింది. ఆసుపత్రిలో అన్ని వార్డులను ఫార్మసీ మందులు అందుబాటు, వైద్య పోస్టుల ఖాళీలు, అందుతున్న సేవలను పరిశీలించింది. ఉన్న ఫలంగా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ జి రవి, స్థానిక ఆస్పత్రి వైద్యులు మూర్తి, కిరణ్ కుమార్, కిరణ్ కుమార్, సాబీర్, సరిత రాథోడ్, నర్సింగ్ సూపర్డెంట్ జాస్మిన్, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

బలహీన వర్గాలకు చెందిన బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ ఆరోపించారు. బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే 42% రిజర్వేషన్లు కల్పించే చట్టం తీసుకురావాలని, అప్పుడు బీజేపీ మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే, 10% మైనార్టీలకు బీసీ కోటాలో అవకాశం కల్పించి బీసీలను మోసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. బీసీకి చెందిన నరేంద్ర మోడీని దేశ ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీ పార్టీదని ఆయన అన్నారు.

## 42% రిజర్వేషన్ అమలు కాకపోతే ఎన్నికలు బహిష్కరిస్తాం

**తలమడుగు, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలు జరపాలని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రవికాంత్ అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు తలమడుగు మండలంలోని సుంకిడి వద్ద తెలంగాణ నుంచి మహారాష్ట్ర వెళ్ళే అంతర్రాష్ట్ర రహదారిపై మండల బీసీలు రాస్తారోకో చేపట్టారు. ఎక్కడిక క్కడ వాహనాలు నిలిచిపోయాయి పోలీసులు జోక్యంతో రాస్తారోకో సద్దుమణిగింది. అధ్యక్షులు రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ అమలు చేయకపోతే.. తెలంగాణ ఉద్యమం ఎలాగైతే జరిగిందో బీసీల ఉద్యమం ఆస్థాయిలో జరుగుతుందని అన్నారు. నిన్న మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పాత పద్ధతిలోనే కాంగ్రెస్ పార్టీ నుంచి 42% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదమని పార్టీ పరంగా మాకు అవసరం లేదని చట్టబద్ధంగా మాకు రావాల్సిన 42% రిజర్వేషన్ అమలు చేయాలని లేని ఎడల స్థానిక ఎన్నికలను బీసీలమంతా బహిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రమకాంత్, మహేందర్, రవి, నరేష్, ప్రమోద్, ఆశన్న, వెంకన్న పాల్గొన్నారు.

# జోర్డాన్ దేశంలో నిర్మల్ వాసుల ఇక్కట్లు



**నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

ఉపాధి కోసం జోర్డాన్ వెళ్లిన నిర్మల్ జిల్లా యువకులు 'ఫ్రీ వీసా' పేరుతో మోసపోయారు. సబ్ ఏజెంట్ ద్వారా వెళ్లిన వీరు, కఠిన పరిస్థితుల్లో పనిచేస్తూ, రోజుకు రెండు పూటల ఆహారంతోనే నెట్టుకొస్తున్నారు. యజమాని వద్ద పాస్‌పోర్టులు ఉండటంతో, వేరే కంపెనీలో చేరాలనుకున్నా భారీ జరిమానా కట్టాలని చెబుతున్నారు. ఏడాదిగా స్వదేశానికి తిరిగి రాలేక, అక్కడి ఏజెంట్లు, యజమానుల మధ్య చిక్కుకుపోయారు. నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలోని సోన్, కుంటాల, లక్ష్మణచందా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది యువకులు ఇటీవలే ఉపాధి నిమిత్తం దేశానికి వెళ్లారు. అక్కడ తమకు సరైన పని ఇవ్వకపోగా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని తమను వెంటనే ఇండియాకు తీసుకురావాలని వీడియో రూపంలో ఇక్కడికి ప్రవాసమిత్ర యూనియన్ సభ్యులకు సమాచారం ఇచ్చినట్టు రాష్ట్ర అధ్యక్షులు స్వదేశీ పరికి పండ్ల తెలిపారు. వెంటనే అక్కడ అధికారులతో సంప్రదించి వారి ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనపై రాష్ట్ర ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ దృష్టి సారించింది. బాధితులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలి



## జమీయత్ ఉలమా జిల్లా అధ్యక్షుడు అహ్మద్ ముబిన్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

మధ్యప్రదేశ్ లోని ఇందోర్‌లో ఎమ్మెల్యే రాజా సింగ్ మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని జమీయత్ ఉలమా జిల్లా అధ్యక్షుడు అహ్మద్ మోబిన్ అన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ డేవిడ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా పీర్ షబ్బీర్ ఆదేశాలు మేరకు వినతి పత్రం ఇవ్వ డం జరిగిందన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ దేశ ప్రజలను రెచ్చగొట్టేందుకు అనుచిత వ్యాఖ్యలు చేయడంపై వెంటనే అతనిని ఎమ్మెల్యే బాధ్యతల నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. జమీయత్ ఉలమా జిల్లా సంయుక్త కార్యదర్శులు అలీమ్ హుస్సేనీ , అహ్మద్ అమీన్ , ఆసిఫాబాద్ టౌన్ అధ్యక్షుడు అబ్దుల్ హకీమ్, కాగజ్‌నగర్ టౌన్ అధ్యక్షుడు తాలేబ్ బీన్ ఈసా, ఆసిఫాబాద్ టౌన్ కార్యదర్శి తాహెర్ హష్మీ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్, బీజేపీ పార్టీల వైఫల్యంతోనే బీసీలకు అన్యాయం

**నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తే బిజెపి బిఆర్ఎస్ నేతలుదాన్ని అడ్డుకున్నారని కాంగ్రెస్ పార్టీ బీసీ యువజన నాయకుడు మనోజ్ యాదవ్ ఆరోపించారు. బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేకుండా బీసీలపై కపట ప్రేమ మనబోసుకుంటూ కాంగ్రెస్ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుని ఎన్నికలకు వెళితే రెండు పార్టీలు ఏకమై రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్ర చేశామన్నారు. ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు.

## బాసర ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక



**ముథోల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల ఆధ్వర్యంలో బాసర ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సంతోష్ రావు, మండల అధ్యక్షుడిగా భీమ్రావు, ప్రధాన కార్యదర్శిగా గౌతం, కోశాధికారిగా ఆనంద్‌లను ఎన్నుకున్నారు. విలేకరులు నైతిక విలువలు పాటిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని నాయకులు సూచించారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**దహెగాం, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

దహేగాం మండలంలోని కోత్మీర్ గ్రామ పంచాయతీ జెండాగూడెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీతోనే సిర్పూర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని, వారి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్ని కల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తామన్నారు.



# రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణిచివేస్తాం

- సత్ప్రవర్తన కలిగిన రౌడీలపై కేసులు ఎత్తివేయాలి
- గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి కృషి
- విలేజ్ ఆఫీసర్ విధులు అత్యంత కీలకం..
- నేర సమీక్షా సమావేశంలో పోలీసు సిబ్బందికి ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశం..

**ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

అమాయక ప్రజలను వేధించే, హింసించే, వారి వద్ద దౌర్జన్యంతో డబ్బులు వసూలు చేసే రౌడీ షీటర్ల, సస్పెక్ట్ షీటర్ల లను, కేడీ లను ఉక్కు పాదంతో అణచివేసే చర్యలను జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శుక్రవారం ఆదిలాబాద్ సబ్ డివిషనల్ అధికారులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరం తో మరియు ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మాణానికి ప్రతి ఒక్క పోలీసు పూర్తిస్థాయిలో కృషి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం జిల్లాలో దాదాపు 141 కేసులలో 290 మంది నిందితులను అరెస్టు చేయగా వారి వద్ద నుండి దాదాపు 40 కిలోల గంజాయి 2200 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి రవాణా చేసిన పండించిన వ్యాపారం చేసిన సేవించిన చట్టపరంగా కఠిన చర్యలతో అణచివేయడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలు రాకుండా ఉంటాయని పండించిన వారు చట్ట ప్రకారం జైలుకు వెళ్లాల్సిందే అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో రౌడీలు సస్పెక్ట్లు ప్రతివారం తనిఖీ చేస్తూ వారి కదలికలను పరిశీలించాలని, ఎలాంటి సందర్భంలోనైనా అమాయకులను, ప్రజలను హింసించిన, మోసం చేసిన, దౌర్జన్యం చేసిన వారి పై తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నమోదైన రౌడీ షీటర్లు ఎలాంటి నేరాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తనతో ఉన్న వారిపై రౌడీ షీట్లు ఎత్తివేసే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రతి గ్రామం నందు విలేజ్ పోలీస్ అధికారి కీలకంగా వ్యవహరిస్తారని గ్రామాలలో జరుగు రాజకీయ ఆసాంఘిక కార్యకలాపాలపై పూర్తి సమాచారాన్ని సేకరించి ముందస్తు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న గన్ లైసెన్సుల వివరాలు, ప్రస్తుత పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. నేరం చేసిన ప్రతి ఒక్క నిందితుని వేలిముద్రలను నమోదు చేసి ఆన్లైన్లో రికార్డు చేయాలని సూచించారు. గతంలో తరచూ నేరాలకు పాల్పడే వారిపై బైండోవర్లు చేస్తూ కట్టడి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పట్టణ సిఐలు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని ఇన్చార్జి డీఈవో, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రమాదేవితో కలిసి అన్ని ప్రభుత్వ యజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలతో పదో తరగతిపై కార్యాచరణ, నాణ్యమైన విద్యాబోధన, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయ పాలన పాటిస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగు పరిచేలా కృషి చేయాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఏఐ, ఏఐఏ ఎక్స్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యా ప్రమాణాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించాలన్నారు. యుడైస్ పోర్టల్లో పాఠశాలలకు, విద్యార్థులకు సంబంధించిన ప్రతీ అంశాన్ని నమోదు చేయాలని చెప్పారు. తరగతి గదిలో సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను కల్పించాలని అన్నారు. పాఠశాలకు గైర్హాజరైన విద్యార్థులను గుర్తించి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ఆయా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల వైపు విద్యార్థులను ఇప్పటి నుంచి సన్నద్ధం చేయాలని అన్నారు. ఇంగ్లీష్, సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధించాలని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిచాలని చెప్పారు. కార్యక్ర మంలో విద్యాశాఖ సమన్వయ కర్త ఉదయ్బాబు, ఉద్ధవ్, హనుమంతు, దేవాజీ, మధుకర్ పాల్గొన్నారు.

## నేడు నిర్మల్ పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నిర్మల్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని మొదటి సబ్స్టేషన్లో మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో, శనివారం పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని అధికారులు శుక్రవారం తెలిపారు. ఓల్డ్ బస్టాండ్, బుధవార్ పేట్, నగరేశ్వరవాడ, బాగులవాడ, కలెక్టర్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్, ప్రియదర్శినినగర్, ఏరియా హాస్పిటల్, డాక్టర్స్ లైన్, కస్బా కమల్ టాకీస్, రాయల్ బిల్డింగ్, చింత కుంట వాడ, గాంధీ చౌక్, ద్యాగావాడ, పింజారి గుట్ట, ఇంద్రానగర్, గొల్లపేట్, శాస్త్రి నగర్, చైన్ గేట్, సాగర్ కాలనీ, భాగ్యనగర్ ప్రాంతాలలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 11వ తేదీన కోర్టు భవన సముదాయం నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు శుక్రవారం రాత్రి జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ నగేష్ భీమపాక ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, డి.సి.పి. ఎ.భాస్కర్లతో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయవాదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సంచలనం రేపిన బీజేపీ నాయకుని ఆత్మహత్య..!

- నీల్వాయి అటవీ ప్రాంతంలో ఘటన
- కారకులైన కాంగ్రెస్ నాయకులు, ఎస్సైపై చర్యలు తీసుకోవాలని బాధితులు, గ్రామస్తుల ఆందోళన



**వేమనపల్లి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఏట మధుకర్ శుక్రవారం ఉదయం నీల్వాయి అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనం రేపింది. మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో తప్పుడు కేసులు పెట్టించడం వల్లే మనస్థాపానికి గురైన ఏట మధుకర్ ప్రాణాలు తీసుకున్నట్లు మృతుని కుటుంబం కన్నీరు మున్నీరైంది. వేమనపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న మధుకర్ పలు సమస్యలపై అధికార పార్టీ నాయకులను నిలదీస్తున్నందుకే టార్గెట్గా పెట్టుకొని ఒక మహిళతో నీల్వాయి పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించినట్లు శుక్రవారం మధుకర్ ఆత్మహత్యకు పాల్పడిన అటవీ ప్రాంతంలో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నీల్వాయి పోలీసుల తీరుపై నిప్పులు చెరిగారు. మృతుడు ఏట మధుకర్ సోమవారం కూడా యూరియా పక్కదారిపై స్థానిక వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశారని చెబుతున్నారు. ప్రజా సమస్యలపై బిజెపి పార్టీ తరఫున పోరాడుతున్న మధుకర్పై స్థానిక కాంగ్రెస్ నాయకులు వారం రోజుల కిందట సద్దుల బతుకమ్మ రోజు కొందరు మహిళలతో గొడవ జరిగింది. దీంతో ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ మహిళలు ఫిర్యాదు చేశారు. ఏసీపీ వెంకటేశ్వర్లు విచారణ జరిపి కేసు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడంతో కలత చెంది ఆత్మహత్యకు పాల్పడడం జిల్లా వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది.

**నా చావుకు వీళ్లే కారణం..!**

వేమనపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రుద్రభట్ల సంతోష్, గాలి మధు, చింతకింది కమల వల్లనే నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను. వీరు నన్ను రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టించి నా పరువు ప్రతిష్టలు దెబ్బతీశారు. నా చావుకు కారణమయ్యారు. నేను ఇలాంటి తప్పు చేయలేదు. అలాంటి క్యారెక్టర్ నాది కాదు. నా చావుకు కారణమైన వీళ్ళ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. నా కుటుంబానికి బిజెపి పార్టీ అండగా నిలవాలి. నా కుటుంబాన్ని కాపాడాలి. నా చావుకు కారణమైన అగ్రవర్ణలకు బుద్ధి చెప్పండి అంటూ ఆత్మహత్యకు పాల్పడిన మధుకర్ తన సూసైడ్ నోట్లో పేర్కొన్నారు.

**ఎస్సైని సస్పెండ్ చేయాలని ఆందోళన...**

కాంగ్రెస్ నాయకులకు వంతపాడి ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకుడైన నీల్వాయి ఎస్సై కోటేశ్వర్ను వెంటనే విధుల నుంచి తొలగించాలని బాధితులు, గ్రామస్తులు సంఘటన స్థలంలో ఆందోళన చేపట్టారు. ఎస్సై కోటేశ్వర్ అట్రాసిటీ కేసు పెట్టి వేధించడం వల్లే మధుకర్ ఆత్మహత్య చేసుకున్నట్లు సంఘటన స్థలంలో చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్కు మొరపెట్టుకున్నారు. ఎస్సై కోటేశ్వర్ను సస్పెండ్ చేసే వరకు ఊరుకునేది లేదని వారు భీష్మించుకుని కూర్చుకున్నారు. ఈ సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఐ బన్సీలాల్ నీల్వాయి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. మధుకర్ తన సూసైడ్ నోట్లో వెల్లడించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. కాగా వేట మధుకర్ది ఆత్మహత్య కాదని, ముమ్మాటికి హత్యే అనే అనుమానం కలుగుతుందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. బతుకమ్మ పండుగ డీజేల వల్ల ఇబ్బందులు తలెత్తినా, ఎస్సై మధుకర్ పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల అండతో మధుకర్పై అక్రమంగా అట్రాసిటీ కేసు పెట్టి మానసికంగా వేధించారని ఆరోపించారు.

# రామ్ చరణ్ - సుక్కు మూవీ స్టార్ట్


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన కొత్త సినిమా "పెద్ది" షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ గ్రామీణ యాక్షన్ డ్రామా ప్రస్తుతం పుణేలో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఇందులో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. "ఉప్పెన" సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బుచ్చి బాబు, ఇప్పుడు రామ్ చరణ్‌తో కలిసి చేస్తున్న "పెద్ది" పై మంచి అంచనాలు ఉన్నాయి. ఇందులో చరణ్ ఓ సంప్రదాయమైన పల్లెటూరి యువకుడిగా కనిపించనున్నాడని తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు రామ్ చరణ్ మరో భారీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అదే సుకుమార్ దర్శకత్వంలో రూపొందబోయే భారీ ప్రాజెక్ట్. ఫిలిం వర్గాల్లో వినిపిస్తున్న తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా షూటింగ్ 2026 ఫిబ్రవరిలో ప్రారంభం అయ్యే అవకాశం ఉంది.అంతకంటే ముందు, "పెద్ది" సినిమా షూటింగ్ 2026 జనవరిలో పూర్తవుతుందని సమాచారం. ఆ సినిమా పూర్తయ్యాకే చరణ్, సుకుమార్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. ఈ ఇద్దరి కలయికకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గత సినిమా "రంగస్థలం" ఎన్నో రికార్డులను బ్రేక్ చేసినట్లు గుర్తుండే ఉంటుంది. అది బాహుబలి తర్వాత ఇండస్ట్రీ హిట్ అయ్యింది. అందుకే ఇప్పుడు ఈ కాంబో రెండోసారి కలవబోతున్నారన్న వార్తపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.సుకుమార్ గతంలో చరణ్ నుండి పూర్తిగా కొత్తదనం చూపించి, మాస్ ఇమేజ్‌తో పాటు నటనను కూడా బయటకి తీసుకొచ్చాడు. అలాంటి మ్యాజిక్ మరోసారి రిపీట్ అవుతుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ సినిమాకి కూడా సంగీతం అందించబోతున్నది దేవి శ్రీ ప్రసాద్. "రంగస్థలం" లో పాటలతో పాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో కూడాను సినిమాకు ప్రాణం పోశాడు. ఇప్పుడు మరోసారి అదే జట్టు కుదరడంతో, సంగీతం పరంగా కూడ సినిమాపై హైప్ ఉంది.మొత్తానికి ఇప్పుడు రామ్ చరణ్ అయితే పెద్ది షూటింగ్ పూర్తి చేసే పనిలో ఉన్నాడు. దాదాపు 2026 ఫిబ్రవరిలో సుకుమార్ సినిమా ప్రారంభం కానుందని ఫిలింనగర్ టాక్. రంగస్థలం తర్వాత ఈ కాంబినేషన్ వస్తుండటంతో ప్రేక్షకుల అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. దీనిపై అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎదురు చూడాల్సిందే!






## టార్గెట్ సమ్మర్ 2026?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు ప్రస్తుతం ఆనందం వేరే లెవెల్లో ఉంది. ఆయన నటించిన తాజా గ్యాంగ్‌స్టర్ డ్రామా OG మంచి విజయాన్ని అందుకున్న నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి ఆయన తదుపరి భారీ చిత్రం "ఉస్తాద్ భగత్ సింగ్ (UBS)" మీదే పడింది. "ఉస్తాద్ భగత్ సింగ్" 2026 మహాశివరాత్రి సందర్భంగా విడుదల కానుందని గట్టి ప్రచారం జరిగింది. కానీ తాజాగా ఈ వార్తలపై నిర్మాత రవి కుమార్ స్పందిస్తూ కొన్ని ముఖ్యమైన విషయాలను తెలిపారు."పవన్ కళ్యాణ్ గారు తన భాగం షూటింగ్ పూర్తిచేశారు. దర్శకుడు హరీష్ శంకర్ గారు రేపటినుంచి కొత్త షెడ్యూల్ మొదలుపెడుతున్నారు. ఇంకా 20 నుంచి 25 రోజుల షూటింగ్ మిగిలి ఉంది. తర్వాతే చిత్ర నిర్మాణం పూర్తవుతుంది. రిలీజ్ డేట్‌ను శ్రద్ధగా పరిశీలించి, ప్రేక్షకులకు బాగా నచ్చే సమయాన్ని ఎంచుకుంటాం," అని రవి కుమార్ చెప్పారు.అంటే ఇప్పటివరకు విడుదల తేదీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. దీనితో, ఈ సినిమా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభిమానులు కొంత సమయం ఆగాల్సి ఉంటుంది. ఈ సినిమాలో రాశీ ఖన్నా, శ్రీలీలా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇద్దరూ తెలుగులో పెద్ద క్రేజ్ ఉన్న హీరోయిన్స్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమాకి సంగీత దర్శకుడు గా దేవి శ్రీ ప్రసాద్ పని చేస్తున్నారు. హరీష్ శంకర్ - దేవి శ్రీ ప్రసాద్ - పవన్ కళ్యాణ్ కాంబినేషన్ అంటే ఫ్యాన్స్ కి స్పెషల్ ఇంట్రెస్ట్ అన్న విషయం తెలిసిందే.ఈ చిత్రం హై బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఇందులో పవన్ కళ్యాణ్ పాత్ర స్టైల్, పవర్, మాస్ యాంగిల్ అన్నింటినీ కలగలిపినట్టుగా ఉండనుందని తెలుస్తోంది. అయితే, తాజాగా పవన్ నటించిన OG సూపర్ హిట్ తర్వాత UBS పై అంచనాలు మరింత పెరిగాయి.ఇప్పుడు మూవీ టీం ఎప్పటికైనా సరైన సమయాన్ని చూసి సినిమాను విడుదల చేయాలనే ఆలోచనలో ఉంది. సమాచారం ప్రకారం, ఈ సినిమా 2026 సమ్మర్ లో థియేటర్లలో రావొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కానీ అధికారికంగా మాత్రం ఇంకా ఏ తేదీ ప్రకటించలేదు. మొత్తానికి, "ఉస్తాద్ భగత్ సింగ్" పై భారీ అంచనాలున్నాయి. OG విజయంతో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో మరింత ఉత్సాహం పెరిగింది. తాజాగా వచ్చిన అప్‌డేట్ ప్రకారం, షూటింగ్ తుది దశలో ఉంది.



## మలయాళ సినీ చరిత్రలో రికార్డు..

ఇటీవలి కాలంలో మలయాళ సినిమా రంగం భారతదేశంలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందుతోంది. కొత్త తరహా కథలు, రియలిస్టిక్ గా తీసిన చిత్రాలు, బడ్జెట్ కంటే కథకు ప్రాధాన్యత ఇచ్చే దర్శకత్వం వల్ల మలయాళ సినిమాలు ఎప్పటికప్పుడు పెద్ద విజయాలు అందుకుంటున్నాయి. ఇప్పుడు ఈ విజయయాత్రను మరో స్థాయికి తీసుకెళ్లింది 'లోకా: ఛాప్టర్ వన్ చంద్ర' అనే చిత్రం. ఈ సినిమా మలయాళ పరిశ్రమలోనే తొలిసారి ₹300 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమా గా నిలిచింది. ఇది మలయాళ సినిమా చరిత్రలో మైలురాయి వంటి ఘనత అని చెప్పొచ్చు. ఈ చిత్రానికి డైరెక్టర్ డొమినిక్ అరుణ్, నిర్మాతగా ప్రముఖ నటుడు దుల్కర్ సల్మాన్ వ్యవహరించాడు. సినిమా బడ్జెట్ సుమారుగా ₹30 కోట్ల వరకు ఉంది. అయితే విడుదలైన తర్వాత ఆరు వారాల్లోనే ప్రపంచవ్యాప్తంగా ₹300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే ఇది మహిళా ప్రాధాన్యత గల చిత్రం. కథను ముందుకు నడిపించే ప్రధాన పాత్రలో కళ్యాణి ప్రియదర్శన్ నటించింది. ఆమె పోషించిన పాత్ర ఒక సూపర్ హీరో పాత్ర. ఇది మలయాళ సినిమాల్లో తొలిసారిగా మహిళా సూపర్ హీరోగా రూపొందిన చిత్రం. ఆమెతో పాటు నాస్లెన్, చాందు సలీంకుమార్ ముఖ్య పాత్రల్లో నటించారు. వారి పాత్రలకు కూడా కథలో మంచి ప్రాధాన్యత ఉంది. 'లోకా: ఛాప్టర్ వన్ చంద్ర' అనేది మొత్తం ఐదు భాగాల సిరీస్‌లో మొదటి భాగం మాత్రమే. ఈ సినిమా విజయంతో, మిగతా నాలుగు భాగాల మీద కూడా ప్రేక్షకులలో భారీ ఆసక్తి ఏర్పడింది. ఈ సిరీస్ తో మలయాళ పరిశ్రమలో మరో సూపర్ హీరో యూనివర్స్ పుట్టనుంది.మరొక ఆసక్తికర విషయం ఏంటంటే ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో కూడా అద్భుతంగా ఆడింది. 2018, మంజుమ్మెల్ బాయ్స్ సినిమాల తరహాలే, లోకా కూడా తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయం సాధించింది. మలయాళ సినిమాలు ఇతర భాషల్లో కూడా ఎంతో ఆదరణ పొందుతున్నాయి. లోకా సినిమా సాధించిన ఈ ఘనత మలయాళ సినిమాకే కాదు, భారతీయ సినిమాకూ గర్వకారణం. చిన్న బడ్జెట్‌తో పెద్ద స్కేల్ లో రూపొందిన ఈ సినిమా, మంచి కథ చెప్పగలిగితే ప్రేక్షకులు ఎక్కడ నుంచైనా ఆదరిస్తారనే నిజాన్ని మరోసారి రుజువు చేసింది.



## ప్రభాస్ సినిమా నుంచి అందుకే తప్పుకున్న

బాలీవుడ్ టాప్ హీరోయిన్ దీపికా పదుకొణె ఇటీవల రెండు పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకోవడం సినిమా వర్గాల్లో పెద్ద చర్చనీయాంశమైంది. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న Spirit (దర్శకుడు సందీప్ రెడ్డి వంగా), భారీ విజయం సాధించిన Kalki 2898 AD సీక్వెల్ నుంచి ఆమె తప్పుకోవడం గురించి ఎన్నో ఊహాగానాలు వచ్చాయి. ఇప్పటివరకు దీపికా ఈ విషయంపై ఏమీ మాట్లాడలేదు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంలో తన అభిప్రాయం తెలిపారు. దీపికా మాట్లాడుతూ, "నేను పేర్లు చెప్పను కానీ, చాలా కాలంగా పురుష నటులు 8 గంటలు పని చేసి, వీకెండ్స్‌ని ఫ్యామిలీకి కేటాయిస్తున్నారు. ఇప్పుడు చాలామంది మహిళలు, కొత్త తల్లులు కూడా అదే విధంగా పని చేస్తున్నారు. కానీ, ఇది వార్తల్లోకి రావడం లేదు." అని పేర్కొన్నారు.తన కెరీర్ మొత్తం ఇటువంటి సమస్యలను ఎదుర్కొన్నానని, నిశ్శబ్దంగా వాటిని ఎదుర్కొన్నానని తెలిపారు. "జీతం విషయంలోనూ నన్ను తగ్గించే పరిస్థితులు వచ్చాయి. కానీ నేను ఎప్పుడూ అలా వెళ్లిపోలేదు. శాంతిగా, గౌరవంగా నా పోరాటం చేశాను." అంటూ చెప్పుకొచ్చింది.ప్రభాస్ హీరోగా వస్తున్న Spirit సినిమాలో మొదట దీపికా ఎంపికయ్యారు. అయితే ఆమె పని వేళలపై ఉన్న అభిప్రాయాల వల్ల ఆమె స్థానంలో త్రిప్తి దిమ్రికి అవకాశం లభించింది. అదే విధంగా Kalki 2898 AD సీక్వెల్‌లోనూ ఆమెను కొనసాగించరన్న నిర్ణయాన్ని మేకర్స్ ఇటీవల వెల్లడించారు. దీనికి "కమిట్‌మెంట్ ఇష్యూస్"నే కారణంగా పేర్కొన్నారు.వాస్తవానికి దీపికా మొదటి భాగంలో ముఖ్య పాత్రలో కనిపించి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. ఆమె పాత్ర కొనసాగుతుందని అంతా భావించగా, ఈ నిర్ణయం కొంత మందిని ఆశ్చర్యంలోకి నెట్టింది.ప్రస్తుతం దీపికా, షారుక్ ఖాన్‌తో కలిసి King అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్ అంటే అభిమానుల్లో ప్రత్యేక క్రేజ్ ఉంటుంది.మొత్తానికి, Spirit, Kalki సినిమాల నుంచి తప్పుకోవడం వెనుక దీపికా వ్యక్తిగత అభిప్రాయాలే ప్రధాన కారణమని ఆమె తాజాగా వెల్లడించారు. పని గంటలపై ఆమెకు ఉన్న అభిప్రాయం, పని పద్ధతులు ఇవన్నీ పరిశ్రమలో ఒక చర్చకు దారి తీసేలా ఉన్నాయి.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై హైకోర్టు స్టే విధించింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా కూడా హైకోర్టు స్టే విధించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఆరు వారాలపాటు నిలిచిపోనుంది. దీంతో గ్రామాల్లో గందరగోళం నెలకొంది. నిన్నటి వరకు రాజకీయ సందడి ఉన్న పల్లెల్లో నిశ్శబ్దం అలుముకుంది. ఆశావహుల్లో అనిశ్చితి కొనసాగుతుంది. ఏ ఇద్దరు కలిసినా రిజర్వేషన్ మార్పు గురించి మాట్లాడుకుంటున్నారు.. ఇప్పుడున్న రిజర్వేషన్ ఇలానే ఉంటుందా మారుతుందా...? రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన వారిలో నిరాశ నెలకొంది. ఇప్పటికే రిజర్వేషన్ ప్రకారం తమకు అవకాశం వచ్చిందని భావించి ప్రచారానికి సిద్ధమైన అభ్యర్థులు ఇప్పుడు సందిగ్ధంలో పడ్డారు.**



# రిజర్వేషన్ మారుతదా?!

## గ్రామాల్లో ఏ ఇద్దరు కలిసినా గిదే ముచ్చట

**■ మారితే.. మార్పులు ఎలాంటి ప్రభావం చూపుతాయో? ■ ఆశావహుల్లో అనిశ్చితి ■ పల్లెల్లో గందరగోళం**

**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికలు ఈసారి ఊహించని మలుపు తిరిగాయి. హైకోర్టు విధించిన స్టే కారణంగా అభ్యర్థుల్లో, ప్రజల్లో గందరగోళం నెలకొంది. ముందుగా రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దిగేం దుకు, ప్రచారం ప్రారంభించాల్సిన పనిలో భాగంగా ఏర్పాట్లు ప్రారంభించారు. కోర్టు స్టే తర్వాత పరిస్థితి మారిపోయింది. "రిజర్వేషన్ మారుతుందేమో" అన్న కొత్త ఆశలు అనుకూలంగారాని అభ్యర్థుల్లో మొదలైంది. వీటితో, స్థానిక గ్రామాల్లో నిత్యచర్చల మధ్య "ఇప్పుడు ఎవరు పోటీ చేసేది?, "ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి?", "రిజర్వేషన్‌లో మార్పు ఉంటుందా?" వంటి ప్రశ్నలు ఎక్కువయ్యాయి. ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ఆశావాహులు ఎవరి స్థితిగతుల్లో మార్పు వస్తుందోనని ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని మండలంలోని ఓ ప్రధాన గ్రామంలో సర్పంచ్ పదవికి గట్టి పోటీ నెలకొంది. అయితే ఇదే క్రమంలో ఆ గ్రామంలో రిజర్వేషన్ మహిళకు వర్తించింది. దీంతో తాము పోటీలో ఉండా లేకపోయామంటూ కాస్త నిరాశకు గురయ్యారు. కాని కోర్టు స్టే రావడంతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అదే విధంగా మరో మండలంలోని హైవేపై ఉన్న గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ వచ్చింది. అయితే దీంతో పోటీలో ఉన్న మిగతా అభ్యర్థులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఊహించని విధంగా ఎస్సీ రిజర్వేషన్ రావడంతో ఆశావహులలో తీవ్రంగా ఆశలు మొలకెత్తాయి. తిరిగి ప్రస్తుతం స్టే రావడంతో మళ్లీ రిజర్వేషన్ ఏమవుతుందని ఇద్దరిలో ఆసక్తి నెలకొంది. నిర్మల్ జిల్లాలోని ఓ గ్రామంలో రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన వ్యక్తులు ఇప్పటికే గ్రామంలో తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ యువతను ఆకర్షిస్తూ ఖర్చు పెట్టారు. తీరా హైకోర్టు స్టే విధించడంతో పరిస్థితి తారుమారైనట్లైంది. ఇక మంచిర్యాల జిల్లాలోని ఓ మండలంలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. మండలంలోని ఒక కీలక గ్రామంలో రిజర్వేషన్ అనుకూలంగా రావడంతో ఆశావహుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. తీరా హైకోర్టు నిర్ణయంతో ఇప్పుడు వారిలో తీవ్ర సందిగ్ధత నెలకొంది.

### మొత్తానికి అందరిలో గందరగోళం....

హైకోర్టు నిర్ణయంతో మొత్తానికి అందరిలో గందరగోళం నెలకొంది. రిజర్వేషన్స్ అనుకూలంగా వచ్చిన వారికి, అనుకూలంగా రానివారికి, ఆశావహులకు అందరిలో గందంగోళం నెలకొంది. ఈ నిర్ణయంతో రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన వారిలో నిరాశ నెలకొంది. ఇప్పటికే రిజర్వేషన్ ప్రకారం తమకు అవకాశం వచ్చిందని భావించి ప్రచారానికి సిద్ధమైన అభ్యర్థులు ఇప్పుడు సందిగ్ధంలో పడ్డారు. దానికి విరుద్ధంగా, రిజర్వేషన్ అనుకూలంగా రాని అభ్యర్థులు మాత్రం ఈసారి రిజర్వేషన్లు మారవచ్చునన్న ఆశతో మళ్లీ రాజకీయ సమీకరణలు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు, ఆశావహులు ఎవరి దగ్గరా స్పష్టమైన సమాధానం లేకపోవడంతో అనుమానాలు, ఊహాగానాలు పెరుగుతున్నాయి.

### గ్రామపంచాయతీ స్థాయిలో తీవ్ర చర్చనీయం...

"మన గ్రామానికి ఈసారి రిజర్వేషన్ వచ్చిందనే ఉత్సాహంలో మేము ప్రణాళికలు మొదలుపెట్టాం, కానీ మళ్లీ అనిశ్చితి వచ్చింది" అని ఒక ఆశావహుడు ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో రిజర్వేషన్ అనుకూలంగా రాని ఇతర వర్గాలలో కొత్త ఆశలు మొలకెత్తుతున్నాయి. మార్పులు వస్తే అవకాశాలు తెరుచుకుంటాయని వారు నమ్ముతున్నారు. ఇదిలాఉంగా ఎంపీటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో పదవులను ఆశిస్తున్న వారి నుంచి టిక్కెట్‌కు రూ.2 లక్షలు చొప్పున వసూళ్లకు పాల్పడిన సంఘటన ఆయా పార్టీలోల్లో కలకలం రేపుతుంది. రిజర్వేషన్లు అనుకూలంగా రాకపోవడంతో టికెట్ కోసం లక్షలు ముట్టజెప్పిన ఆశావహులు కంగుతిన్నారు.



# సారథులెవరో!?

**■ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గాల భర్తీకి కసరత్తు**
**■ 'సంస్థాగత' ఎన్నికలపై దృష్టి సారించిన కాంగ్రెస్**
**■ ఉమ్మడి జిల్లాకు ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు**
**■ నేటి నుంచి డీసీసీపదవులకు దరఖాస్తుల స్వీకరణ**
**■ తర్వాత సీఎం, టీపీసీసీ చీఫ్‌తోత పరిశీలకుల భేటీ**
**■ నవంబర్ మొదటి వారంలో డీసీసీ అధ్యక్షుల జాబితా**
**■ పోటీపోటీగా దరఖాస్తులతో సిద్ధమైన ఆశావహులు**

**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు అధిష్ఠానం కసరత్తు ప్రారంభించింది. శనివారం నుంచి వారంపాటు జిల్లా అధ్యక్ష పదవిని ఆశించే వారి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ఏఐసీసీ నుంచి ప్రతీ జిల్లాకు డీసీసీ ఎన్నికల పర్యవేక్షులను నియమించారు. శని వారం ఉమ్మడి జిల్లాలో పార్టీ సమావేశాలను డీసీసీ భవన్‌లో నిర్వహిస్తున్నారు. అధ్యక్ష పదవిని ఆశించేవారు తమ దరఖాస్తుతో పాటు పార్టీ వారు చేసిన సేవలు, అనుభవం, గతంలో నిర్వహించిన బాధ్యతలు, తదితర వివరాలతో స్పష్టంగా పేర్కొంటూ ఏసీసీఐ పర్యవేక్షకులకు ఇవ్వాలని అధిష్ఠానం సూచించింది. డీసీసీ అధ్యక్ష పదవిని ఆశించే నేతలు దరఖాస్తులు సిద్ధం చేసుకుంటున్నారు.

అధికార కాంగ్రెస్‌లో సంస్థాగత సందడి మొదలైంది. జిల్లా కమిటీల కార్యవర్గాలను ఎంపిక చేసేందుకు టీపీసీసీ కసరత్తు చేస్తోంది. డీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడే వారి నుంచి శనివారం నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడటంతో పార్టీ సంస్థాగత ఎన్నికలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. అయితే పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటంతో పార్టీ పదవులపై నాయకులు ఆశతో ఉన్నారు. ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలకే డీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టేందుకు అధిష్ఠానం సుముఖంగా ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో వర్గపోరుడుస్తోంది.. డీసీసీ అధ్యక్ష పీఠం ఆశిస్తున్న వారు చాలా మందే ఉన్నారు. వీరిలో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి పోటీలు ఉన్నారు.. కాగా గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ టికెట్ ఆశించి టికెట్ దక్కకపోవడంతో పార్టీ నిర్ణయాన్ని విభేదించి సస్పెన్షన్ వేటుకు గురై ఇటీల మళ్లీ సొంత గూటికి చేరిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ జిల్లా అధ్యక్షుడు సాజిదాఖాన్ కూడా పదవీని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.. దీంతో పాటు మరింత కొంత మంది పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ పదవుల పందేరం ఇప్పుడు కాంగ్రెసలో హాట్ టాపిక్‌గా మారింది.

మంచిర్యాల జిల్లాలో నేతల మధ్య వర్గపోరు రోజురోజుకు తారాస్థాయికి చేరుకుంటోంది.. మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం నుంచి మంత్రిగా వ్యవహరిస్తున్న వివేక్ డీసీసీ అధ్యక్ష పదవి ఎంపికలో కీలకంగా మారింది. ప్రతిపక్షాలకు కౌంటర్ ఇచ్చేందుకు జిల్లాలో కీలకమైన నేత చేతిలో డీసీసీ పగ్గాలు ఉంచాలని అధిష్ఠానం భావిస్తోంది. జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీకి రిజర్వుడు కావటంతో ఇక్కడ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ తమ అనుచరులకు డీసీసీ అధ్యక్ష పదవి బరిలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించారని తెలుస్తోంది. ఈ ముగ్గురు ఈ సారి తమ అనుచరులకే డీసీసీ పదవి ఇవ్వాలని పట్టుబడుతున్నారని తెలుస్తోంది. దీంతో మంచిర్యాల డీసీసీ అధ్యక్ష ఎన్నికలు రసవత్తరంగా జరుగనుందనే చర్చ సాగుతోంది. ఇక నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ అధ్యక్ష పదవులపై కీలక నేతలు దృష్టి పెట్టారు. డీసీసీ అధ్యక్ష పదవిలో ఉంటే ఎమ్మెల్యే సీటుకు కర్చీఫ్ వేసుకున్నట్లే అనే భావనలో కొందరు సీనియర్ నేతలు ఉన్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీకి సేవలందించి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ఆ పార్టీ గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ప్రస్తుతం ఆయన పార్టీలో ఎటువంటి పదవి లేకుండా ఉన్నారు. ఈ నేపథ్యంలో అల్లోలకు ఏదైనా నామినేటెడ్ పదవిని ఇస్తే.. మరొకరికి డీసీసీ అధ్యక్ష పదవికి లైన్‌క్లియర్ అవుతుందని చర్చ జరుగుతోంది. అలాగే జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో మరికొంత మంది యువనేతలు సైతం డీసీసీ అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు వినిపిస్తోంది. ఇక్కడ ఎవరికి వారే హస్తం పగ్గాల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో మూడు ముక్కలాట సాగుతోంది.. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో పార్టీ ముఖ్యనేతల మధ్య సయోధ్య లేకపోవడంతో పాటు అంతర్గత విభేదాలు తలనొప్పిగా మారాయి.. ప్రస్తుతం డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న కొక్కిరాల విశ్వప్రసాద్ రావు, కాంగ్రెస్‌త పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ అజ్మీర శ్యాం నాయక్ మధ్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి.. డీసీసీ పదవి ఆశిస్తున్న ఈ ఇద్దరితో పాటు ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో పాటు మరో ముగ్గురు పదవిని ఆశిస్తున్నట్టు తెలుస్తోంది. ఏదేమైనా దరఖాస్తుల ప్రక్రియ 18న ముగియగానే ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు, సీఎం, టీపీసీసీ దృష్టికి జాబితాను తీసుకెళ్లనున్నారని సమాచారం. అనంతరం జిల్లా ఇంచార్జ్‌లు, ఇంచార్జ్ మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యతనేతలతో సంప్రదింపులుత జరిపిత ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, జనరల్, మహిళ... ఇలా సామాజిక కోణాలను దృష్టిలో పెట్టుకొని నవంబర్ మొదటి వారంలో అధ్యక్షును ప్రకటించే అవకాశం ఉందన్న చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తోంది

### ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు...

వాస్తవానికి పార్టీ సంస్థాగత నిర్మాణం, పటిష్టత కోసం మూడు నెలల కిందటే ఏఐసీసీ కమిటీలు వేసింది.. ఉమ్మడి జిల్లాలకు ఏఐసీసీ పరిశీలకులతో పాటుత ఒక్కో జిల్లాను ఇద్దరు నుంచి ముగ్గురు టీపీసీసీ పరిశీలకులు నియమించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పరిశీలకులతో భేటీ అయి పలు సూచనలు చేశా రు. పార్టీ బలోపేతానికి ఆదిలాబాద్,నిర్మల్ జిల్లాలకు ఎంపీ అనిల కుమార్ యాదవ్, సీహెచ్. రాంగోపాల్, లకావత్ ధనవంతి, గడ్డం చంద్రశేఖర్ రెడ్డిలను నియమించారు. అదేవిధంగా కుమ్రంభీం, మంచిర్యాల జిల్లాలకు పీసీసీ పరిశీలకులుగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డాక్టర్ పులి అనిల్ కుమార్, అద్వాల జ్యోతిలను నియమించారు.

## రిజర్వేషన్లను అడ్డుకోవడంపై

# భగ్గుమన్న బీసీలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 10 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయడంలో హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల పై కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరసిస్తూ, రిజర్వేషన్లను అడ్డుకుంటూ హైకోర్టులో పిటిషన్ వేసిన వారికి వ్యతిరేకంగా ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బీసీ వర్గాలు నిరసనకు దిగాయి. శుక్రవారం జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో బీసీలు పెద్ద ఎత్తున రాస్తారోకోలు, దిష్టిబొమ్మ దగ్ధంతో ఆందోళనలు చేపట్టారు. బీసీ రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తు హైకోర్టులో పిటిషన్ వేసిన వారి దిష్టిబొమ్మతో జిల్లా కేంద్రంలో బీసీలు ప్రదర్శన నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘ భవనం నుంచి ప్రారంభమైన ప్రదర్శన తెలంగాణతల్లి చౌక్‌కు చేరుకుంది. పాత జాతీయ రహదారిపై దిష్టిబొమ్మను దహనం చేయకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువురి మధ్య తోపులాట జరిగి స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అనంతరం రహదారిపై బైటాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు తెలంగాణ వచ్చిన తరువాత బీసీలు పదేండ్లు వెనకబడ్డారని అన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం జాతీయ అధ్యక్షుడు జజుల శ్రీనివాస్ గౌడ్ పోరాడుతున్నారని తెలిపారు. టిషన్ల వెనక ఎవరు ఉన్నారో బీసీలకు తెలుసని తగిన సమయంలో వారికి గుణపాఠం తప్పదన్నారు. రాష్ట్రంలో బీసీ నినాదం గట్టిగా ఉందని, జాతీయ నాయకత్వం పిలుపు మేరకు ఆందోళనలు ఉధృ తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, నాయకులు అంజూ, శ్రీనివాస్, అశోక్, రాము, చందు, ప్రశాంత్ ఉన్నారు.



# ఆకు కూరలతో.. ఆరోగ్యం!

## రోగ నిరోధక శక్తి పెంచే ఔషధాలు

పచ్చని ఆకుకూరలు చూడటానికి ఎంతో ముచ్చటగొలుపుతాయి.. వీటిని కూరల్లో ఆరగిస్తే కూడా మానవ శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తాయి.. విటమిన్ల లోపం ఉన్న పిల్లలు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు, గర్భిణులు ఇలా అందరూ ప్రతి రోజూ తాము తీసుకునే భోజనంలో ఆకు కూరగలను ఉండేలా చూసుకుంటే ఎంతో మేలు చేస్తాయంటున్నారు వైద్యులు.. ఏ ఆకు కూరలు ఎంత వరకు ఉపయోగ పడుతాయో తెలుసుకుందామా..!





### కరివేపాకు..

సాధారణంగా వంటకాలలో వినియోగించే కరివేపాకు వల్ల మానవ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. ముఖ్యంగా క్యాన్సర్ నివారకంగా ఉపయోగపడుతుంది. మలబద్ధక సమస్యతో ఇబ్బందులు పడుతున్నవారికి కరివేపాకు మంచి ఔషధంగా పనిచేస్తుంది. శరీరంలో ప్రముఖ అవయవమైన కాలేయాన్ని ఉత్తేజపరచడంలో కరివేపాకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. కరివేపాకును పొడిగా చేసుకుని మనం తినే ఆహారంలో తీసుకుంటే రక్తపోటును అదుపు చేసుకోవచ్చు.

### పాలకూర..



పాలకూర, తోటకూర, పుంటికూర వంటి ఆకు కూరల్లో పుష్కలంగా అన్ని రకాల బీ కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఈ ఆకు కూరలు ముఖ్యంగా చర్మవ్యాధుల నిరోధానికి, రక్తహీనత కాకుండా తోడ్పడతాయి. అదేవిధంగా పలు ఆకు కూరలు తినడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.



### చేమకూర..

చేమకూర శరీరంలోని ఎటువంటి రాయినైనా కరిగించే గుణం ఉంటుంది. కిడ్నీ వ్యాధి ఉన్నవారు చేమకూర లేదా చామగడ్డతో తయారు చేసిన వంటకాలను అధిక మొత్తంలో తీసుకుంటే మంచిది. మూలవ్యాధికి ఈ కూర మంచి విరుగుడు. తరుచూ వాడితే మూల వ్యాధిని నివారించవచ్చును.



### కొత్తిమీర..

సర్వసాధారణంగా ప్రతి వంటకంలో వినియోగించే కొత్తిమీర మనిషి ఆహారరుచిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. కొత్తిమీరను ఉపయోగించి చేసే కూరగాయ వంటకాలు నోటికి రుచిని కలిగిస్తాయి. అదేవిధంగా విరేచనాలతో బాధపడేవారు కొత్తిమీరను తింటే ఉపయోగంగా ఉంటుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో కొత్తిమీర



### చింతచిగురు..

చింత చిగురు ఇష్టపడని వారంటూ ఉండరు. చింత చిగురుతో తయారు చేసిన మాంసం, చికెన్ వంటకాలు భలే రుచిగా ఉంటాయి. చింత చిగురులో విటమిన్-సీ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తశుద్ధితో పాటు కాలేయానికి పుష్టినిస్తుంది. అంతే కాకుండా పైత్యం, వికారాలు, మచ్చలను కూడా నివారిస్తుంది. ఉదయం అరకప్పు చింత చిగురు రసం తాగితే పచ్చకామెర్లు మాయం అవుతాయి. అలాగే లాలాజల గ్రంధిని ఉత్తేజపరుస్తుంది. నోటికి రుచిని అందిస్తుంది.





### పొన్నగంటి కూర..

పొన్నగంటి కూర గ్రామీణ ప్రాంతాల చేలో విరివిగా లభిస్తుంది. అన్ని ఆకు కూరల్లోకెల్ల ఇందులో అధిక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా కంటిచూపును మెరుగు పరుస్తుంది. శరీరానికి చలువనిస్తుంది. కడుపులో చేరిన తలవెంట్రుకలను సైతం నశింపజేస్తుంది. దీన్ని పొడికూర, పప్పు, వేపుడు మాదిరిగా వివిధ రకాలుగా వండి ఆరగించొచ్చు.

### పుదీన..



పుదీన సుగంధభరితమైంది. దీన్ని భుజించడం వల్ల మెదడుకు చురుకుదనంతో పాటు ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పుదీన ఆకులను స్నానపు నీటిలో కలిపి స్నానం చేస్తే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.

### ముల్లంగి ఆకు..



ముల్లంగి అనేది ఆకు కూరకన్నా దుంపగా అధిక ప్రాధాన్యం పొందింది. ముల్లంగి ఆకును కూడా కూరగా వండుకుని తినవచ్చనేది మన ప్రాంతంలో అంతగా ప్రాచుర్యంలో లేదు. ముల్లంగి సర్వరోగ నివారణిగా పేర్కొంటారు. ముల్లంగి తినడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి రోగాలబారిన పడకుండా ఆరోగ్యంగా ఉండగలం. విరేచనాలకు విరుగుడులా పనిచేస్తుంది. శరీర గాయాలకు మందుగా కూడా పనిచేస్తుంది.

### మెంతికూర..



మెంతికూర రక్తపోటుకు దివ్య ఔషధం, రక్తపోటు వ్యాధి ఉన్న వారు ఎక్కువగా మెంతి కూరను తీసుకోవాలని వైద్యులు సలహానిస్తున్నారు. ఇది రక్తపోటును స్థిరంగా ఉంచుతుంది. ముల్లంగి, మెంతి కూర రెండు రంగరించి సేవిస్తే మూత్రాశ యంలోని రాళ్లు సైతం కరిగిపోతాయి. దుతుంది. పడిగడుపున పుదీన ఆకును ఆరగిస్తే గ్యాస్ సమస్యను నివారిస్తుంది. పుదీన రసంతో గొంతు నొప్పి, తలనొప్పి తగ్గుతుంది.